

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ఇసుక రీచ్‌లను గుర్తించి సరైన నివేదికలు సమర్పించాలి..

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 04 ప్రభాతవార్త:** జిల్లాలో గతంలో గుర్తించిన ఇసుక రీచ్‌లను జిల్లా స్థాయి కమిటీ సభ్యులు మరోసారి సందర్శించి సరైన నివేధికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్ అధ్యక్షతన జిల్లా స్థాయి అధికారుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అవసరాలకై గతంలో నిర్మించిన ఇసుక రీచ్‌లను పున:సందర్శించి పూర్తి స్థాయి నివేధికలను అందజేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న రీచ్‌ల లోటుపాట్లు తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి నిర్వహించాల్సిన పనులకు ఇసుక కేటాయింపు చేయడం కొరకు ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. నీటిపారుదల శాఖ మరమ్మత్తులకు సంబంధించి కావాల్సిన ఇసుక అందుబాటులో ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో మైన్స్ ఏడీ రవీందర్, జిల్లా భూగర్భజల అధికారిని రమాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మురళి, డీపీఓ కృష్ణ, టీఎస్ఎండిసీ ప్రాజెక్టు అధికారి రాంప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు తదితరులు ఉన్నారు.

## పాలమూరు ప్రాజెక్టుల స్థితిగతులపై మంత్రుల సమీక్ష



ఇరిగేషన్ అధికారులతో సమీక్షలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

**గద్వాల ప్రతినిధి జులై 4 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పనులు పురోగతి, భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపు, తదితర అంశాల వారీగా డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులపై సమగ్ర నివేదిక అందజేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సమీక్షలో ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, రామ్మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, పర్ణిక రెడ్డి, వీర్లపల్లి శంకర్, వంశీ కృష్ణ, మధుసూదన్‌రెడ్డి, రాజేశ్ రెడ్డి, మేఘారెడ్డి, సాగునీటి శాఖ సెక్రెటరీ రాహుల్ బొజ్జా, ఈఎన్సీ జనరల్ అనిల్‌కుమార్, ఈఎన్సీ ఓఅండ్ఎం నాగేంద్ర రావు, సీఈలు, విజయభాస్కర్ రెడ్డి, రఘునాథ రావు, బీవీ రమణ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, జూలై 04 ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం అందించాలని డాక్టర్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముఖ్య కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ 6 గ్యారెంటీల్లో భాగంగా - మిగతా4లో..

## ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి నేడు నల్లమల్లలో పర్యటించనున్న మంత్రి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 04 ప్రభాతవార్త:** నల్లమల్ల అటవీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎకో టెంపుల్, రివర్ టూరిజం, సమూహాల అభివృద్ధి, వసతుల కల్పనపై కసరత్తు ప్రారంభించింది. నల్లమల్ల ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలోని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల బృందం నేడు, రేపు నల్లమల్లలో పర్యటించనున్నారు. రెండు రోజుల స్టడీ టూర్‌లో భాగంగా పర్యాటక అభివృద్ధి, మౌళిక వసతుల కల్పన, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యయనం చేయనున్నట్లు సమాచారం.

# గద్వాల కాంగ్రెస్‌లో గందరగోళం..



బిఆర్ఎస్ ఎమ్మెల్యేను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవద్దని గద్వాలలో రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- కారు దిగేందుకు సిద్ధం..
- కాంగ్రెస్‌లోకి గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి
- చేర్చుకోవద్దంటూ రాస్తారోకో ఆందోళనలు..
- ఒంటిపై కిరోసిన్ పోసుకున్న కార్యకర్తలు..
- గద్వాలలో సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం
- ఈనెల 6 లేదా 9న హస్తం గూటిలో చేరనున్నట్లు అనుచరులతో వెల్లడి

**గద్వాల ప్రతినిధి జులై 4 ప్రభాతవార్త:** కాంగ్రెస్ చేపట్టిన ఆపరేషన్ పాలమూరు సక్సెస్ అవుతోందని జోరుగా ప్రచారం జరుగుతుండగా గద్వాల కాంగ్రెస్‌లో గందరగోళం నెలకొంది. గురువారం ఒక్కసారిగా గద్వాల తాలూకాలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని చేర్చుకోవద్దని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. గద్వాల జిల్లా కేంద్రంతో పాటు గట్టు, మల్దకల్, ధరూర్, కేటీదొడ్డి, గద్వాల మండల కేంద్రాలలో ధర్నాలు రాస్తారోకోలు చేశారు. మల్దకల్‌లో కార్యకర్తలు ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. అదే విధంగా గద్వాల జిల్లా కేంద్రంలో ప్రసాద్ అనే కార్యకర్త సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. త్వరలోనే భారాసలోని ఆ సీనియర్ ఎమ్మెల్యే కారు దొగబోతున్నట్లుగా విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. కొన్నాళ్లుగా సాగుతున్న ప్రచారానికి తన అనుచరులతో గురువారం సమావేశమై క్లారిటీ ఇచ్చారు. ఈ నెల 6 లేదా 9న కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లుగా డేట్ కూడా ఫిక్స్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ లో రెండు చోట్ల భారాస గెలిచింది. ఒకటి గద్వాల, మరొకటి అలంపూర్ ఆ ఇద్దరిలో ఇప్పుడు గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైనట్లుగా సమాచారం. గురువారం నాడు నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు , ముఖ్య అనుచరులతో సమావేశం కాగా అందరూ కాంగ్రెస్‌లోకి వెళ్లాలని సూచించారని, అందుకే తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమైనట్లుగా అనుచరులతో మనోగతాన్ని పంచుకున్నారని తెలుస్తోంది. వరుస ఓటములతో జిల్లాపై పట్టుకు ప్రయత్నాలు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. అందులో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో 12 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. భారాసాకు ఇద్దరే ఉన్నారు. కానీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిని చవిచూసింది. ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మహబూబ్‌నగర్ ఎంపీ స్థానాన్ని గెలుచుకుంది. దీంతో సీఎం పాలమూరు జిల్లాపై పూర్తి పట్టుకు ఆపరేషన్ ఆకర్షకు తెరలేపారని హస్తం వర్గాలు వెల్లడిస్తూ వచ్చాయి. గద్వాల ఎమ్మెల్యేతో సంప్రదింపులు చేయడం ఆయన కొద్ది రోజులుగా నాన్చుతూ చివరికి కారు దిగడానికి సిద్ధమయ్యారు. మరోవైపు మాత్రం ఎమ్మెల్యే కృష్ణమోహన్ రాకను స్థానిక నేతలు వ్యతిరేకిస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు వెల్లడిస్తున్నాయి. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేశారని, ఆయన రాకను ఎవరూ ఒప్పుకోవడం లేదని గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. గత 10 సంవత్సరాల కాలంలో చేసిన అవినీతి, అక్రమాలు కప్పిపుచ్చుకోనేందుకు తిరిగి 5 సంవత్సరాలు అక్రమంగా సంపాదించాలానే ఉద్దేశంతో ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి వస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.



ఒంటిపై పెట్రోల్ పోసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్త అయ్యన్న

## గద్వాలలో టెన్షన్.. టెన్షన్...

**గద్వాల ఎమ్మెల్యేను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దని సెల్ టవర్ ఎక్కిన కాంగ్రెస్ కార్యకర్త..**

ఎమ్మెల్యే పార్టీ మారితే దూకేస్తానని గద్వాల పట్టణం, చింతల పేట వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, జడ్పీ చైర్మన్ వీరాభిమాని ప్రసాద్ గద్వాలలో సెల్‌టవర్ ఎక్కి వ్యక్తి హాల్‌చల్ చేశారు. గద్వాల ఎమ్మెల్యే కృష్టమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలో జడ్పీ చైర్ పర్సన్ సరిత అభిమానులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసన చేపడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవొద్దంటూ ఆందోళన చేపట్టారు. సరితా తిరుపతయ్యకు ఆ పార్టీ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని నల్లగుంట ప్రాంతంలో సరితా తిరుపతయ్య అభిమాని ప్రసాద్ (25) ఏకంగా సెల్ టవర్ ఎక్కి నిరసన వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశాడు. ఒకవేళ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి పార్టీలో చేర్చుకుంటే టవర్ పై నుంచి దూకేస్తానంటూ బెదిరింపులకు దిగాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రసాద్ నచ్చజేప్పి కిందకు దింపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో భారీగా కాంగ్రెస్‌కార్యకర్తలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రసాద్ గురువారం ఉదయం 9గంటలకు 300ఫీట్ల ఎత్తు సెల్ టవర్ ఎక్కి సంచలనం సృష్టించారు. ప్రసాద్‌ను కిందకు దింపేందుకు పోలీస్ లు కాంగ్రెస్ నాయకులు విశ్వ ప్రయత్నం చేశారు.



సెల్ టవర్ ఎక్కిన కాంగ్రెస్ కార్యకర్త ప్రసాద్

## నా గెలుపు.. పాలమూరు ప్రజల గెలుపు..

- ఇక కుట్రలు ఆపండి..
- ఉమ్మడి పాలమూరు అభివృద్ధికి కలిసి పని చేద్దాం
- కుట్రలు దాడులు చేస్తే ఖబడ్దార్
- కేంద్రం సహకారం లేకుండా ఏం చేయలేరు
- ఓటర్లకు కృతజ్ఞత సభలో ఎంపీ డీకే అరుణ



కృతజ్ఞత సభలో ప్రసంగిస్తున్న ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జూలై4, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎంపీగా తన గెలుపు పాలమూరు ప్రజల గెలుపని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఎంపీగా గెలుపొందిన తర్వాత తొలిసారి పాలమూరుకు వచ్చిన సందర్భంగా భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కొత్తూరు నుంచి షాద్‌నగర్, బాలానగర్, రాజాపూర్, జడ్చర్ల మీదుగా అప్పన్నపల్లి ఫ్లైఓవర్ మీదుగా ఎస్‌వీఎస్ దవాఖానకు వద్దకు చేరుకొని అక్కడి నుంచి పెద్ద ఎత్తున కాన్వాయ్‌తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహబూబ్‌నగర్‌లోని అన్నపూర్ణ గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన ఓటర్లకు కృతజ్ఞత సభలో ఆమె ప్రసంగించారు. తాను ఎంపీగా నామినేషన్ వేసినప్పటి నుంచి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. తన ఓటమికి సీఎం రేవంత్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డారని, అనేక రకాలుగా తనతోపాటు కార్యకర్తలను వేధించారాని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగాను తనను దెబ్బతీసేందుకు కుట్రలు చేశారని చెప్పారు. తన గెలుపులో గద్వాల ప్రజలు, నాయకులు, కార్యకర్తల కృషి ఉన్నదని చెప్పారు. పార్లమెంట్‌కు వెళ్లాలనే తాను గద్వాల నుంచి పోటీ చేయలేదని స్పష్టం చేశారు. వాల్మీకి బోయలకు న్యాయం చేయాలనే టికెట్ ఇప్పించినట్లు తెలిపారు.

**అభివృద్ధికి కలిసిరండి..**

పాలమూరు అభివృద్ధికి అందరు -మిగతా4లో..

## ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 04 ప్రభాతవార్త :** ధరణి పోర్టల్‌లో భూ సమస్యలపై పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం చేయాలని జిల్లాకలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి తహసిల్దార్‌లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు. గతనెల 29న సిసిఎల్‌ఏ నవీన్ మిట్టల్ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించిన అనంతరం గత నెల 29 నుంచి ఈ రోజు వరకు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నవి తహసిల్దార్‌లతో సమీక్షించారు. సిసిఎల్‌ఏ ప్రతిరోజు మానిటర్ చేస్తున్నందున దరఖాస్తులు పరిశీలన చేసి అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అదే ఇసుక పెనాల్టీలపై సమీక్షించారు. మీ సేవ పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఎస్.మోహన్‌రావు, ఆర్‌డిఓ నవీన్ పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులు పరిష్కరించటంలో వేగం పెంచాలి...!

**లంచాలు తీసుకోవడం వంటి దుశ్చర్యలకు దూరంగా ఉండాలి...! జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



రెవెన్యూ అధికారుల సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి జులై 04 ప్రభాతవార్త :** ధరణి దరఖాస్తులు పరిష్కరించటంలో తహశీల్దార్లు వేగం పెంచాలి. ధరణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటంలో తహశీల్దార్లు వేగం పెంచాలని రోజుకు కనీసం 15 దరఖాస్తులు పరిష్కరించి దస్త్రాలు తనకు పంపించాలని ఆదేశించారు. గురువారం ఉదయం వనపర్తి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో తహశీల్దార్లు, ఆర్డీఓ తో ధరణి దరఖాస్తుల పరిష్కారం పై వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది లాంచాలు తీసుకోవడం వంటి దుశ్చర్యాలకు పాల్పడవద్దని ఇలాంటివి తన దృష్టికి వస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారులు వరుసగా ఏ.సి.బి దాడుల్లో పట్టుబడటం పై దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాలో ఏ ఒక్క అధికారి లంచం తీసుకోవడం లేదా ప్రజలను ఇబ్బంది పెట్టడం వంటి దుశ్చర్యాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. దానివల్ల లంచం తీసుకునే ఉద్యోగి జైలుకు వెళ్ళడమే కాకుండా వారి కుటుంబం వీధిన పడుతుందన్నారు. ధరణి దరఖాస్తులు పరిష్కరించటంలో వేగం పెంచాలని పెండింగ్ మ్యూటేషన్, సక్సేశన్, పాస్ బుక్ లో కరెక్షన్, కోర్టు కేసు సమాచారం లాంటి దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు వెబ్ ఎక్స్ మీటింగ్ లో పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో మొక్కనాటి సంరక్షిద్దాం

**మొక్కలే మానవాళికి జీవనాధారం.. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**



వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 04 ప్రభాతవార్త :** మొక్కలే మానవాళికి జీవనాధారమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభు త్వం ఎంవిఎస్ డిగ్రీ కళాశాల అవరణ లో, మహబూబ్‌నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వ ర్‌రెడ్డి, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎంవిఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. పద్మావతితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా కనీసం పది మొక్కలు నాటించాలని, అలాగే డిగ్రీ చదువుతున్న 3 వేల మంది విద్యార్థులు వన మహోత్సవం కార్యక్రమం గురించి విరివిగా ప్రచారం నిర్వహించాలని, అలాగే వారి తల్లి పేరుతో ఒక చెట్టు పెంచి వాటి సంరక్షణ కోసం కృషి చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు పెంచే చెట్లకోసం మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్ ఆధ్వర్యంలో అవసరమైన మేరకు నిధులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తారని ఆయన చెప్పారు. ఎంవిఎస్ డిగ్రీ కళాశాలను ప్రతిష్టాత్మకంగా రూపొందించేందుకు కృషి చేస్తున్నామని, ప్రధానమంత్రి ఉషా స్కీం కింద 10 కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని, ఇక్కడ బాలికల హాస్టల్ కోసం శంకుస్థాపన త్వరలో చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ భవనంగా మూడు అంతస్తులలో నిర్మించేందుకు రూ. 25 కోట్లు అవసరం ఉన్నట్లు ప్రిన్సిపల్ తెలిపారని, ప్రస్తుతం రూ.5 కోట్ల నిధులు భవన నిర్మాణానికి సంబంధించి ఉన్నట్లు ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాను ఎద్యుకేషనల్ హబ్‌గా తయారు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని, అందులో భాగంగా కొడంగల్, దేవరకద్ర, మహబూబ్‌నగర్‌లో వివిధ విద్యా సంస్థలకు శ్రీకారం చుట్టారని, జిల్లాకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఒకటి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని, చదువుకోవాలనే ఉమ్మడి జిల్లా విద్యార్థులకు మహబూబ్‌నగర్ జిల్లా స్వర్గధామం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ రాణి, అంజద్, లక్ష్మణ్ నాయక్, తిరుమల వెంకటేష్, అర్షద్, ఎంవిఎస్ కళాశాల ప్రిన్సిపల్ డా. పద్మావతి, లక్ష్మణ్ యాదవ్, కిషన్‌నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.



వన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే , విద్యార్థులు

## ఎంపీపీకి ఘన సన్మానం

**కొత్తకోట జులై 04 ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ గుంత మౌనిక, మల్లేష్ దంపతులను కొత్తకోట మండల ఎంపీటీసీలు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించినట్లు వైస్ వడ్డె శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొత్తకోట మండలాన్ని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి లో ముందుకు నడిపించారని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీకి ఎంపీపీ నిధుల ద్వారా అనేక అభివృద్ధి పనులు చేసిందని గుర్తు చేశారు. కొత్తకోట ఎంపీపీ గా రెండు సార్లు పదవి బాధ్యతలు చేపట్టి మహిళల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని ఆమె సేవలను కొనియాడారు. అత్యధిక నిధులు ఇచ్చి అందరికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, ఎంపీటీసీలు, లక్ష్మి గోవింద నాయుడు, చిట్టెమ్మ కేశవులు, లక్ష్మణ్ నాయక్, పద్మమ్మ లక్ష్మి రెడ్డి, సేశిరెడ్డి, శైలజ శివ శంకర్ రెడ్డి, రంగారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అల్లా భాష, కానాయపల్లి గ్రామ అధ్యక్షులు, హోటల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కో ఆప్షన్ మిషేక్ ఘన సన్మానం

**కొత్తకోట జులై 04 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సివిల్ కాంట్రాక్టర్ జె ఎమ్ మిషేక్ ను గరువారం కొత్తకోట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మండల ఎంపీటీసీలు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో సుదీర్ఘంగా పని చేస్తూ ఆయా పదవు అనుభవించి కొత్తకోట మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా పేరు సంపాదించుకున్నారని అన్నారు. ఎవరికీ ఎ సమస్య వచ్చిన నేరుగా తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే నాయకుడు అని అన్నారు. అంతేకాక కాంట్రాక్టర్ గా పని చేస్తున్నారని మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర ఎ పని అప్పగించిన పనిలో నాణ్యతలో పని తనం చూపేవారని అయన సేవలను కొనియాడారు. అదేవిధంగా రెడ్ క్రాస్ సోసైటీ లో కూడా సభ్యులుగా ఉంటూ అనేక సామాజిక సేవలలో భాగస్తులు అవుతారని కరోనా కష్టకాలంలో రెడ్ క్రాస్ తరపున నిత్యావసర సరుకులు, మాస్కులు పంపిణీ చేశారని వారి సేవలను గుర్తించి ఈ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, శేసిరెడ్డి, లక్ష్మి గోవింద్, మండల కో ఆప్షన్ అల్లాబాషా, ఆయా గ్రామాల ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.



## బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**తెల్కపల్లి, జులై 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదవిన ఏ. ఉదయ్‌కుమార్ కె. లాల్‌కుమార్ అనే విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డితో పాటు ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజా ప్రతినిధులు అభినందించారు.



## మండల ప్రత్యేక అధికారిగా డిపిఓ కృష్ణ బాధ్యతలు స్వీకరణ

**లింగాల,జులై 04 ప్రభాతవార్త :** మండల ప్రత్యేక అధికారిగా డిపిఓ కృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక అధికారిగా వచ్చిన సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి సిబ్బందికి సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ సమస్యలపై పలు సలహాలు, సూచనలు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఆంజనేయులు, ఎంపిఓ కర్ణ, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ సిబ్బంది పాల్గొన్నారు.



## శేరి అప్పారెడ్డిపల్లి గ్రామ వాసికి డాక్టరేట్...

**కల్వకుర్తి, జులై 04 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం శేరిఅప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు కవి మల్లెకేడి రాంచందర్‌కు డాక్టరేట్ అవార్డు లభించింది. మహాశ్వేతాదేవి-కేశవరెడ్డి నవలల్లో గిరిజన జీవన చిత్రణ అనే అంశంపై డాక్టర్ కే.చంద్రశేఖర్‌రావు పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా డాక్టర్ బి. రాజరత్నం, ప్రొఫెసర్ సి.కాశీం, డాక్టర్ చావ్వా వెంకట్‌రెడ్డి, డాక్టర్ సిల్మానాయక్, డాక్టర్ చంద్రశేఖర్‌రావు, డాక్టర్ జగన్నాధరావు, డాక్టర్ బండారి ప్రేమకుమార్ మరియు బంధుమిత్రులు, గ్రామస్తులు అభినందించారు. పరిశోధనలో సహకరించిన ప్రతి ఒక్కరికి పరిశోధకుడు మల్లెకేడి రాంచందర్ ధన్యవాదాలు తెలిపారు.



## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

**కల్వకుర్తి, జులై 04 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూ జాతీయ కమిటీల పిలుపులో మేరకు దేశ వ్యాప్తంగా మెడికల్ విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్షలో నిర్వహించిన అవకతవకలను నిరసిస్తూ జాతీయ పరీక్షల సమగ్రతను కాపాడాలని కేంద్ర రాష్ట్ర విద్యా సంస్థల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్ పట్టణంలో విజయవంతమైంది. పాఠశాలలు, కళాశాలలు బంద్ పాటించారని పీడీఎస్‌యూ,నాయకులు ప్రశాంత్, ఎన్ఎస్‌యూ, నాయకులు పరుశరాములు, ఎస్ఎఫ్ఐ నాయకులు శేఖర్ లక్పతీనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఏను రద్దు చేయాలని, నీట్ కౌన్సిలింగ్ వెంటనే నిలిపివేయాలని వారు అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అదే విధంగా కేంద్ర రాష్ట్ర విద్యా సంస్థల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



### గ్రామాల్లో విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాలలో

# అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలి

### జోగులాంబ గద్వాల అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల ప్రతినిధి జులై 4 ప్రభాతవార్త:** గ్రామాలలో విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు కోరారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలో నీతి అయోగ్ ఆధ్వర్యంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి గ్రామంలో అభివృద్ధి సాధించే విధంగా ప్రతిజ్ఞ గావించారు. కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందు జిల్లా అదనపు కలెక్టర్ నీతి అయోగ్ ఢిల్లీ ప్రతినిధి శ్రియ నాయర్, సంబంధిత అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతూ, ఇందులో గట్టు మండలాన్ని కూడా వెనుకబడిన మండలంగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 4వ తేది నుండి సెప్టెంబర్ 30వ తేది వరకు 6 అంశాలపై అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా గర్భిణీస్త్రీలకు ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు, బాలింతలకు పౌష్టికాహారం, మండలంలోని గ్రామాలలో 30 సంవత్సరాలకు పైబడిన వారిలో రక్తపోటు, మధుమేహం, వ్యాధులను గుర్తించడం, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేయడం, మహిళా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ 100 శాతం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పేద విద్యార్థులకు విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నీతి అయోగ్ ఢిల్లీ ప్రతినిధి శ్రియ నాయర్, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, వ్యవసాయ శాఖ అధికారి గోవింద నాయక్, వైద్య విద్య శాఖల అధికారులు, ఎంపీడీవో చెన్నయ్య, అంగన్వాడీలు, ఆశావర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులైన మాజీ ఎంపీపీ విజయ్, జెడ్పీటీసి శ్యామలతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గట్టు మండలంలో నీతి అయోగ్ ఆధ్వర్యంలో సంపూర్ణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



గాంధీ విగ్రహంకు పూలమాల వేస్తున్న శ్రీయ నాయర్

## వికలాంగుల పట్ల వివక్ష వీడాలి..

### - వీల్ చైర్ పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**కల్వకుర్తిరూరల్, జులై 04 ప్రభాతవార్త:** సమాజంలో వికలాంగుల పట్ల వివక్ష చూపవద్దని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో అంగవైకల్యంతో బాధపడుతున్న బాలుడికి గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు వ్యక్తిగతంగా వీల్‌చైర్‌ను అందించారు. గ్రామానికి చెందిన కర్నాటి కుషాల్ కుమార్‌గౌడ్‌కు 4 సంవత్సరాల వయస్సులో మాటలతో పాటు అంగవైకల్య సమస్యకు గురయ్యాడని, కుషాలు కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడటంతో ఆ కుటుంబానికి మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు అండగా నిలిచి బాలుడికి వీల్‌చైర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు అండగా ఉండి వారిలో ప్రతి ఒక్కరు మనోధైర్యం నింపాలని, అందుకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌నాయక్, గ్రామ హనుమాన్ దేవాలయం చైర్మన్ కొమ్మగోని రవిగౌడ్, వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముచ్చర్ల శ్రీకాంత్‌రెడ్డి, గ్రామస్తులు ఎముక రవి, పాండురంగారెడ్డి, మల్లయ్య, రంగారెడ్డి, నాప రామకృష్ణ, సుల్తాన్, బాలరాజు, నరసింహ, సత్యనారాయణ, ఎముక రాము, శ్రీను, పవన్, గోపాల్, శ్రీశైలం, పరుశరాములు, వెంకటస్వామి, శివ కోటయ్య తదితరులు ఉన్నారు.



బాలుడికి వీల్‌చైర్‌ను అందజేస్తున్న దృశ్యం

## హాస్టళ్లలో మేస్ కమిటీలు ఏర్పాటు చేయాలి..

### వల్లూరు ఎస్సీ హాస్టల్ ను సందర్శించిన జిల్లా కెవిపిఎస్ కార్యదర్శి రాజు

**ఇటిక్యాల్ జులై 4 ప్రభాతవార్త :** జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మేస్ కమిటీలు ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు జిల్లా ఉన్నతధికారులను కోరారు .గురువారం మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో నిఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శంచి పలు సమస్యలపై విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు .వసతి గృహాలలో మేస్ కమిటీలు వంటివి 7 కమిటీలు సంబంధిత వార్డెన్లు విద్యార్థులతో వేయాలని సూచించారు .కమిటీలు వేస్తే విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు అందదానికి అవకాశం ఉంటుందన్నారు .కానీ జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో వార్డెన్లు ఎలాంటి కమిటీలు వేయడం లేదని వల్లూరు వసతి గృహంలో స్నానపు గదులకు మరుగుదొడ్లకు కరెంటు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత శాఖ జిల్లా అధికారులు తక్షణమే జిల్లాలో ఉన్నవ వసతి గృహాలకు ఈ సంవత్సరం కొత్త మెనూ ఏర్పాటు చేయాలని మేస్ కమిటీతో విద్యార్థులకు చేయకపోవడంతో గత ఏడాది ఏర్పాటు చేసిన మేస్ కమిటీతో విద్యార్థులకు నాణ్యత గల పౌష్టికాహారం అందించడం లేదన్నారు .అలాగే జిల్లాలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని వర్కర్లు లేని వసతి గృహాలకు వర్కర్లను నియమించాలని డిమాండ్ చేశారు .లేని యెడల విద్యార్థులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు .

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

**ఆత్మకూర్ జులై 04 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని తిప్పంపల్లి గ్రామంలో గురువారం రోజు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అజపాక లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ విభాగాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసి ఏబిసిడి వర్గీకరణ కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ దళిచే జాతిని ఏకం చేసిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కిందని ఆయన అన్నారు. అంతేకాకుండా రెండు తెలుగు రాష్ట్రల్లోని దివ్యాంగుల కోసం కూడా పోరాటాలు నిర్వహించి ఈ రోజు దివ్యాంగులకు 6000 రూపాయల పెన్షన్ అందుతుందంటే అందుకు ప్రధాన కారణం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనతైనని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఏడున ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ కార్యక్రమం కొనసాగించాలని ఇందుకు ప్రతి దళిత జాతిబిడ్డ ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఏబిసిడి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఘటన తిరుపతన్న , వెంకటన్న , కురుమన్న తదితరులతో పాటుగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు
దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

## ప్రభుత్వ భూములను కాపాడతాం ఆర్ఐ వెల్లడి

**ఆత్మకూర్ జులై 04 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణ శివారులోని వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మాదాయ శాఖకు చెందిన భూములను ఆక్రమణకు గురవుతున్నాయంటూ గతంలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం రోజు ఆత్మకూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయమా ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ దేవాలయానికి సంబంధించిన 44.8 మూడు ఎకరాల భూమిని కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఒకవేళ ఎవరైనా భూ అక్రమనకు పాల్పడిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు శ్రీకారం చుట్టాం అన్నట్లుగా ఆమె వెల్లడించారు. దేవాలయానికి సంబంధించిన భూములు ఆక్రమణకు గురవుతున్నాయంటూ కొందరు ఫిర్యాదులు చేశారని అందులో భాగంగానే గురువారం దేవాలయ భూములను సందర్శించి భూములకు హద్దులు ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా జెసి బి ప్రొక్లైన్ల సహాయంతో చెట్లను తొలగిస్తున్నట్లుగా ఆర్ఐ వెల్లడించారు. ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగలి, గంగాధర్ గౌడ్ ,నల్లగొండ శ్రీనివాసులు ,రఫీ తదితరులతో పాటుగా పలువురు ఉన్నారు.



ఆత్మకూరులోని వెంకటేశ్వర స్వామి దేవాలయ భూమిలో చెట్లను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

## ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

**అమరచింత జులై 04 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం అమరచింత మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను బందు చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు, రాఘవ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని అలాగే పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలని ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజ్ బాధ్యులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తవిస్తుందని ఆయన అన్నారు. నీట్ పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజ్ కి కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే తమ పదవికి రాజీనామా చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులను తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అవినాష్, రమేష్, రాఘవేంద్ర , సాయి, సంతోష్, రాకేష్, చరణ్, నబి, వజిత్, తదితరులు పాల్గొన్నారు.




అమరచింతలో విద్యార్థుల సమస్యలపై ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

### మండల ప్రత్యేకాధికారిగా

## ఆర్డీఓ శ్రీనునాయక్ బాధ్యతలు...



**కల్వకుర్తి, జులై 04 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండల ప్రత్యేకాధికారిగా ఆర్డీఓ శ్రీనునాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 3తో మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవి కాలం ముగియడం, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలకు మండల పరిషత్ అధికారి వెంకట్రాములు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కల్వకుర్తి మండల ప్రత్యేకాధికారిగా ఆర్డీఓ శ్రీనునాయక్‌కు ఎంపీడీఓ బాధ్యతలు అప్పగించారు. అనంతరం మండల ప్రత్యేకాధికారిగా నియమితులైన ఆర్డీఓ శ్రీనునాయక్‌ను ఎంపీడీఓ వెంకట్రాములు ఘనంగా సన్మానించారు.

## వాల్మీకి దేవాలయానికి విరాళం



**మల్దకల్ జులై 4 ప్రభాతవార్త:** శ్రీరామాయణము రచించిన మహర్షి వాల్మీకి దేవాలయ నిర్మాణానికి గద్వాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పచ్చర్ల శ్రీధర్ గౌడ్ 50000 విరాళం అందజేశారు. మల్దకల్ మండల కేంద్రంలో నిర్మించిన వాల్మీకి దేవాలయం పనులకు గాను గురువారం వాల్మీకి సంఘ నాయకులకు శ్రీధర్ గౌడ్ విరాళాన్ని అందజేశారు.

## ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



**ఇటిక్యాల జులై 4 ప్రభాతవార్త:** ఎంపీపీ,ఎంపీటీసీల పదవి కాలం పూర్తి కావడంతో గురువారం మానవపాడు మండల కేంద్రలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి . పలు గ్రామాల ఎంపిటిసిలను అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు 5 సంవత్సరాల పదవి కాలంలో గ్రామాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఎంపీటీసీలు కూడా గ్రామల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని ఈ సందర్భంగా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థి

**శ్రీరంగపురం జులై 04 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో 5వ తరగతి చదివి, వట్టెం జవహర్ నవోదయ పాఠశాలలో 6వ తరగతికి పుల్లగురి గౌతమ్ కుమార్ అర్హత సాధించినట్టు పాఠశాల కరస్పాండెంట్ జయకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జయకృష్ణ మాట్లాడుతూ...వేల మంది పోటీపడ్డ పరీక్షలో తమ విద్యార్థి విజయం సాధించడం ఆనందరంగా ఉందని చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. మండలంలో ఆదర్శ పాఠశాలకు మంచి పేరు తీసుకోచ్చిన గౌతమ్ కుమార్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## రోషయ్య అడుగుజాడల్లో నడుద్దాం...

**-ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ**



రోషయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై 04 ప్రభాతవార్త:**దివంగత మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ కొనిజెటి రోషయ్య అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుద్దామని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం కొనిజెట్టి రోశయ్య జయంతి సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ, మండల ఆర్యవైశ్య మహాసభ, వాసవీక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రోషయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ రోషయ్య ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా, మంత్రిగా రాజకీయాల్లో విభిన్న శైలిలో వ్యవహరించి అజాతశత్రువుగా గడించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, అదనపు కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులు దొంతు శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, పూరి వజ్రలింగం, జూలూరి బాలస్వామి, కుమారస్వామి, పూరి శివకుమార్, పూరి రమేష్, జగదీశ్వర్, ఉప్పు శ్రీను, సైదులు, బాదం పాండు, రాఘవేందర్, బికుమండ్ల శ్రీను, సంతోష్ తదితరులు ఉన్నారు.

## గద్వాల ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దని నిరసన

**కెటిదొడ్డి, జులై 04 ప్రభాతవార్త :** గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. నియోజకవర్గంలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎట్టి పరిస్థితుల్లో గద్వాల ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దం టూ ఆయనకు వ్యతిరేకంగా ఆందోళన



ఉధృతం చేశారు. గద్వాల సరిత తిరుపతయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రాలు అందజేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా ఉన్న రోడ్డుపై సరితా తిరుపతయ్య అభిమాని కెటిదొడ్డి గ్రామానికి చెందిన హెచ్.కృష్ణ (32) పెట్రోల్ పోసుకుని కాంగ్రెస్ పార్టీలోకి గద్వాల ఎమ్మెల్యే రావద్దంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సరితమ్మ అభిమానులు పాల్గొన్నారు.

## 18 వార్డులో మన వార్డు, మన ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ

**గద్వాల ప్రతినిధి జులై 4 ప్రభాతవార్త:** పాత హౌసింగ్ బోర్డు 18వ వార్డులో మన వార్డు, మన శుభ్రత మన ఆరోగ్యంపై గురువారం చంటిబాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని స్థానిక కాలనీవాసులు సంయుక్తంగా నిర్వహించారు. మన వార్డు, మన శుభ్రత, మన ఆరోగ్యం పై ఉదయం 6 నుంచి 7 గంటల వరకు 18వ వార్డు ఇంటింటి ప్రచారాన్ని పరిసరాల శుభ్రత




గురించి కాలనీవాసులకు అవగాహన తెలుపుతూ ముందుకు సాగారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యరాదని రోడ్లపైన గాని, డ్రైనేజీలలో గాని పార్కు బయట వేయరాదని సూచనలు చేశారు. మున్సిపాలిటీ బండి వచ్చినప్పుడు ఉదయం వేయాలని పరిసరాలు శుభ్రంగా ఉంటే మనకు ఆరోగ్యం బాగుంటుందని, లేకపోతే డెంగు, మలేరియా, రక్తరకాల వ్యాధులతో మనం చాలా బాధలు పడాల్సి వస్తుందని తెలిపారు. అవగాహన కల్పిస్తూ కాలనీవాసులకు ప్రతి ఇంటికి ఒక మొక్క, చొప్పున నాటాలని అందరి ఐక్యతతో 18వ వార్డు కాలనీ గద్వాలలోనే ఆదర్శంగా కాలనీగా తీర్చిదిద్దాలని సూచనలు చేశారు. అందరూ ఐక్యతతో మన వార్డు, మన శుభ్రతతో, మన ఆరోగ్యం కై ముందుకు రావాలని కోరడం జరిగిందని చంటిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి హుస్సేన్, టీచర్ మోహన్ రెడ్డి, ఆశీర్వాదం , భాస్కర్‌రెడ్డి, టీచర్ కృష్ణయ్య, వెంకటేశ్, వీరేశ్, మద్దిలేటి , రమేశ్, సైదులు,రాముడు, టీచర్ శ్రీధర్‌రెడ్డి, దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు టెంకాయల చంటి తదితరులు ఉన్నారు.

## బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ శ్రీనివాస్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 04 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఓం నగర్ కాలనీ లో శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఆయుత చండీ అతి రుద్ర యాగం 83వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 7వ తేదీ నుంచి ఆదివారం 21 వరకు శాంతి పూజలు, హోమాలు, యాగం, అభిషేక



అర్చనల నిర్వహిస్తున్నా మ న్నారు. యాగ కార్యక్రమాలను పోలీస్ శాక ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్ల దృష్ట్యా గురువా రం నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనయ్య, ఎస్ఐ గోవర్ధన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ యాగం, పూజా కార య్రక్రమాలకు వచ్చే భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా యాగశాల సభ్యులతో మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఖచ్చితంగా యాగశాల ప్రాంగణంలో ఫైర్ ఇంజన్ ఏర్పాటు అందుబాటులో ఉంచాలని, యాగశాల సభ్యులు ఆకారపు విశ్వనాథ్, బొడ్డు రమణ, దోడ్ల ఈశ్వర్‌రెడ్డిలు సూచించారు.

## ఎహెచ్‌టియు కార్యాలయమును ప్రారంభించిన జిల్లా ఎస్పీ...

**వనపర్తి ప్రతినిధి జులై 4 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఎహెచ్‌టియు (మానవ అక్రమ రవాణా నిరోధక విభాగము) కార్యాలయము ను జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి , రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎహెచ్‌టియు ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆకతాయిల వలన



మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మహిళ హెల్ప్ లైన్ 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నంబర్లకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా కానీ ఫిర్యాదులు చేయవచ్చు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిసిఆర్‌బి డీఎస్పీ కృష్ణ కిషోర్, సైబర్ క్రైమ్ డిఎస్పీ రత్నం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని, సీసిఎస్ ఇన్స్పెక్టర్ రవిపాల్ ఎహెచ్‌టియు ఎస్సై అంజద్, భరోసా సెంటర్ సిబ్బంది, షిటీం సిబ్బంది పాల్గొన్నారు

# అఖిల భారత విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం...

**గద్వాల ప్రతినిధి జులై 04 ప్రభాతవార్త :** నీట్ పరీక్షను ఎన్టీఏ రద్దు చెయ్యాలని అఖిల భారత విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లాలో భారత్ బంద్ ను విజయవంతం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు వెంకట్ మాట్లాడుతూ నీట్ పరీక్షలో అవకతవకలను సుప్రీం కోర్ట్ జడ్జితో విచారణ జరపాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క చేతకాని తనానికి నీట్ పేపర్ లీకేజీ ఒక నిదర్శనం అని అన్నారు. యుద్ధాలను ఆపే మోడీ పేపర్ లీకేజీ ఎందుకు ఆపలేకపోయారు అని అన్నారు. 24 లక్షల విద్యార్థుల భవితవ్యం అంధకారం మారింది అని అన్నారు. పేపర్ లీకేజీ వెనుక కేంద్ర ప్రభుత్వ నాయకుల హస్తం ఉందని అందుకే మోదీ నోరు ఇప్పడం లేదు అని అన్నారు. నీట్, ఎన్టీఏ ను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు హలీం పాషా, పిడిఎస్‌యు, జిల్లా అధ్యక్షులు హరీష్, యుఎస్ఎఫ్ఐ, రాష్ట్ర కార్యదర్శి రంగస్వామి, ఏఐఎస్ఎఫ్ఐ , జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**విద్య సంస్థలు బందు ప్రశాంతం**

**కొత్తకోట జులై 04 ప్రభాతవార్త :** కొత్తకోట, మదనాపురం మండల కేంద్రంలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రైవేట్, గవర్నమెంట్ పాఠశాలలు బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగలి మాట్లాడుతూ కేంద్రలలో నీట్ పేపర్ లీకేజ్ కి వ్యతిరేకంగా జులై 4 న దేశవ్యాప్తంగా విద్య సంస్థల బంద్‌కు విద్యార్థి యువజన సంఘాలు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహనను రాష్ట్ర ప్రభుత్వాలు అప్పగించాలని కోరారు. విద్యావ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. విద్యశాఖ మంత్రి లేకపోవడం విద్యను గాలికి వదిలెయ్యడం ఎంతవరకు సమంజసమని అన్నారు. నీట్ పేపర్ లికేజీ గురించి ప్రభుత్వం ఇంత వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం విడ్డురంగా ఉందని






విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నాయకులు

అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మధనాపురం మండలం కార్యదర్శి ,రాజవర్ధన్ కమిటీ సభ్యులు, వరుణ్ ,సిద్దు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం**

**ఆత్మకూర్ జులై 04 ప్రభాతవార్త :** నీట్ పేపర్ లీకేజీల నిరసిస్తూ దేశవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపుమేరకు గురువారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యాసంస్థల బంద్ విజయవంతంగా కొనసాగింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ విద్య తరగతులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాఘవ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల పాలనలో ఇప్పటికే 65 ప్రశ్నపత్రాల లీకేజీలు జరిగాయని తద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తమ జీవితాలు నాశనం చేసుకున్నారని ఈ విషయం పై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్న పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారం జరిపించి దోసెలను కఠినంగా శిక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి



ఆత్మకూరులోని ప్రభుత్వ పాఠశాలలు తరగతులు బహిష్కరించి ప్రసంగిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేయనున్నట్లుగా ఆయన హెచ్చరించారు. అనంతరం ఆత్మకూర్ మండల విద్యాధికారికి భాస్కర్ సింకు వింత పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సునీల్ ,చిన్న రాఘవ తదితరులతో పాటుగా పలువురు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అసమర్థ ఎన్‌టిఏని వెంటనే రద్దుచేయాలి

**ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి శివ కుమార్ డిమాండ్**






జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**గద్వాల ప్రతినిధి ,జులై 4 ప్రభాతవార్త :** అసమర్ధ ఎన్ టిఎ వెంటనే రద్దు చేయాలని ,భారత విద్యార్థి ఫెడరేషన్ అసమర్ధ ఎన్‌టిఎను ఐ జిల్లా కన్వీనర్ జి.శివకుమార్ డిమాండ్ చేశారు .రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలో పీజీ పాలిటెక్నిక్ ఐటీఐ డిగ్రీ కళాశాల ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు .అనంతరం డిమాండ్లతో కూడిన వినితిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పరీక్షలు నిర్వహించే ఎన్ టీఏ ,నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీ వెంటనే రద్దు చేయాలని పేపర్ లీకేజీకి కారుకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జాతీయ స్థాయిలో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్ష పేపర్లు లీకేజీ వల్ల లక్షలాది మంది విద్యార్థులు జీవితాలతో చెలగాట మాడటం సరైనది కాదన్నారు .పరీక్ష నిర్వహణలో దారుణంగా విఫలమైన సమయం ఆదాయాన్ని నష్టం చేకూర్చినందువల్ల నీట్ నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులందరకీ కేంద్ర ప్రభుత్వమ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు .కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలని గతంలో మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వాలకి అడ్మిషన్లు చేసుకునే అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు .విద్యాను ఉమ్మడి జాబితాలో కాకుండా రాష్ట్ర జాబితాలోకి చేర్చాలని రాష్ట్రాల హక్కులను కాల రాయకుండా రాష్ట్ర ప్రభుత్వాలకే అడ్మిషన్లు చేపట్టికునేందకు కేంద్ర ప్రభుత్వం అనుమతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు .పేపర్ లీకేజీల పై ఉద్యమిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు పై అక్రమ కేసులను పెట్టి ఆందోళనలను ఉక్కు పాదంతో అణచివేస్తున్నారు. తప్ప బాదిత విద్యార్థులకు న్యాయం చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

విద్యార్థి సంఘాల నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామిక వాతావరణానికి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో పాఠశాలల మూసివేతకు చర్యలు తీసుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. నూతన ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ కు స్వచ్ఛందంగా సభకరించిన ప్రభుత్వ, వైప్రేట్ విద్యా సంస్థల యజమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శైలేష్ కుమార్, నిచల్, వినోద్ కుమార్, రాజు, సురేష్, డివైఎఫ్ఐ నాయకులు ఉప్పేర్ అంజి, వెంకట్రాజ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవితం స్ఫూర్తిదాయకం..

**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి జులై 04 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు అయిన దొడ్డి కొమరయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఐ.డి.ఒ.సి ప్రాంగణంలో నిర్వహించగా జడ్పి చైర్ పర్సన్ జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి దొడ్డి కొమరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నిజాం నవాబుల ఆగడాలకు విరుద్ధంగా అయ్యాడని గుర్తు చేశారు. నవాబుల కాలంలో స్వే చ్ఛ స్వాతంత్ర్యం లేదని రైతులు, మహిళలపై నవాబు కాలం లో జరిగిన అన్యాయాలను అడ్డుకొని తన ప్రాణాలు కోల్పోయా రని తెలిపారు. భారత దేశంలో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రం లో ప్రభుత్వాలు మంచి



దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల అర్పించిన జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

పరిపాలన అందిస్తున్నాయని, ఇటీవలే కేంద్ర ప్రభుత్వం క్రిమినల్ చట్టాలను సవరించి కొత్త సీఆర్ పి సి,ఐ.పిసి చట్టాలను అమలులోకి తెచ్చిందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో శాంతియుతంగా ఎన్నికలు పూ ర్తిచేసుకోవడం జరిగిందన్నారు.జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ సంచిత్‌గంగ్వార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేసిన వీరులను ఎప్ప టికి మరచిపోవద్దనీ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రం,దేశం అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని సూచించారు. బిసి సంక్షేమశాఖఅధికారి సుబ్బారెడ్డి,జిల్లాఅధికారులు, కులసంఘాల నాయకులు నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడం మహాభాగ్యం:ఎంపిపి పుప్పాల

**బిజినేపల్లి,జులై 04 ప్రభాతవార్త :** ప్రజలకు సేవచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎంపిపి పుప్పాల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిటిసిలు, జడ్పీటిసిల ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పదవీ కాలం పూర్తి కావడంతో వారికి శాలువా, పూలమాల, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఎంపిపి మాట్లాడుతూ ఐదేళ్లపాటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించామని, ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. ఇకముందు కూడా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు వారధిగా పని చేసినప్పుడే ప్రజా



ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎంపిపి, ఎంపిటిసిలు

ప్రతినిధులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఐదేళ్ల కాలంలో తాను చేసిన అభివృద్ధిని ఎంపిపి వివరించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన తర్వాత వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించడమే రాజకీయ లక్షణమని, నాయకులు చేసిన సేవలతోనే రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందుతారని అన్నారు. పలువురు ఎంపిటిసిలు మాట్లాడుతూ ప్రజలకు చేసిన సేవలతోనే రాజకీయ నాయకులకు మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉండవచ్చు లేకపోవచ్చు కానీ ప్రజలు శాశ్వతంగా గుర్తు పెట్టుకునేలా పని చేయాలని ఎంపిటిసి సభ్యులు అనుకున్న మేరకు పని చేయలేదనే ఆవేదన అందరిలో ఉందన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకస్థానం లేకపోవడం, ఎంపిటిసి సభ్యులకు గౌరవం లేదనే బాధ ఉన్నప్పటికి మనకు పదవులు శాశ్వతం కాదని మనం చేసేపనులు ప్రజలకు ఉపయోగపడేలా చేశామన్నది ప్రజా సేవకుడి లక్షణం అన్నారు. మండల ప్రత్యేకాధికారి రమాదేవి మాట్లాడుతూ ప్రజా సేవకులుగా ఎంపిపి, ఎంపిటిసిలు గ్రామాల్లో శక్తికి మించిన సేవ చేశారని వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మంచి అవకాశాలు రావాలని ఆమె ఆకాంక్షించారు. అధికారులైనా ప్రజా ప్రతినిధులైనా అందరం కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఎంపిడిఓ కతలప్ప మాట్లాడుతూ ప్రజాసేవ చేసే రాజకీయ నాయకులకు రిటైర్మెంట్ ఉండదన్నారు. గ్రామాల అభివృద్ధికి అందించిన సేవలను కొనియాడారు. ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో వైస్ ఎంపిపి చిన్నారెడ్డి, తహసిల్దార్ శ్రీరాములు, వ్యవసాయాధికారి నీతి, ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఓ రాములు నాయక్, ఎంపిటిసిలు కూచుకుల్ల సుహాసన్‌రెడ్డి, బత్తిని తిరుపతిరెడ్డి, ఆంజనేయులు, బాలస్వామి, ఉషన్న, శ్రీశైలం, గుమ్మకొండ రాధ, జ్యోతి రఘుమారెడ్డి, నాగమ్మ, తిరుపతయ్య, సరోజనమ్మ, సోములమ్మ, లక్ష్మి, చంద్రలేఖ, దేవేంద్రమ్మ, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఖాజానజీమ్ అలీ...



**వెల్దండ, జూలై 04 ప్రభాతవార్త:**మండల ప్రత్యేకాధికారిగా జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఖాజాన జీమ్ అలీ గురు వారం ఎంపీపీ చాంబర్‌లో ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రేవంత్‌రెడ్డిలు ప్రత్యేకాధికారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బుచ్చిరాములు, హేమంత్‌రెడ్డి, టైపిస్ట్ పద్మమ్మలు ఉన్నారు.

## మహిళ కేసు నమోదు...

**పాన్‌గల్ జులై 04 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన ఆది సునిత ఆర్టీసీ బస్సులో ప్రయాణికులతో గొడవ పడిన సంఘటనపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కళ్యాణ్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు నిందితురాలు బస్సు దిగే సమయంలో తోటి ప్రమాణికులతో గొడవ పెట్టుకొని వారిని బూతు మాటలు తిట్టి చేతులతో కొట్టి, అడ్డు వచ్చిన ఆర్టీసీ డ్రైవర్‌ను కండక్టర్‌ను బూతు మాటలు తిట్టి బస్సు అద్దం పగలగొట్టడం జరిగిందన్నారు. జరిగిన సంఘటనపై ఆర్టీసీ కండక్టర్ ఫిర్యాదు మేరకు నిందితురాలు సునీతపై కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం కృషి చేద్దాం...



**వెల్దండ, జూలై 04 ప్రభాతవార్త:**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతిని మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో గురువారం కురుమ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం నిరంకుశ పాలనన నుంచి స్వేచ్ఛావాయువులు పిలుచుకునేందుకు ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేసేందుకు తన ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయుడు కొమురయ్య అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాలే వెంకటేష్‌కురమ, బీరప్ప, మల్లేష్, బండ యాదయ్య, జంగయ్య, మల్లేష్, దేవరాజు, నిరంజన్, తిరుపతి, శ్రీశైలంతో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 04 ప్రభాతవార్త :** జూన్ 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో అవకతవకలు ఉన్నాయని పరీక్ష మళ్లీ నిర్వహించాలని దేశవ్యాప్త విద్యా సంస్థలు బంద్ పిలుపు మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బంద్ విజయవంతం చేశామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి సీతారాం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 14న నీట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పి అంతకన్నా ముందే జూన్ 4వ తేదీన విడుదల చేశారని అన్నారు. ఒకదిక్కు దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఉండడంతో, అందులోనే నీట్ ఫలితాలు విడుదల చేయడం సరైన పద్ధతి కాదని, విద్యార్థులను మోసం చేశారని అన్నారు. పార్లమెంట్‌లో నీట్‌ను రద్దు చేస్తున్నామని తీర్మాణం చేయాలని అన్నారు. చాలా మంది పేద విద్యార్థులు కష్టపడి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చదువుతున్న ర్యాంక్‌లు రాలేకపోతున్నాయని అన్నారు. దేశ వ్యాప్తంగా 67 మందికి 720 మార్కులకు గాను 720 మార్కులతో ఆల్ ఇండియా మొదటి ర్యాంక్ రావడం అలాగే అందులో 10 మంది విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రం నుండి ఉండడం పరీక్ష పత్రాలు లీకైనట్లుగా అనుమానాలు ఉన్నాయన్నారు. గత సంవత్సరం ఇద్దరికి అంతకు ముందు నలుగురికి మాత్రమే 720 మార్కులతో ఇండియా ర్యాంకు రాగా ఈ సారి దేశ వ్యాప్తంగా 680కి పైగా ఎలా వచ్చాయని అన్నారు. న్యాయబద్ధమైన సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఎవరైతే విచారణలో దోషులుగా తేలుతారో వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అవేజ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ, ఏఐ ఎస్ఎఫ్ఎన్ఎస్‌యు, నాయకులు పాల్గొన్నారు.



## సాగు చేసే ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా అందించాలి...

**-మహాసభలో తీర్మాణం... - పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి**

**కల్వకుర్తిటౌన్, జులై 04 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన అత్యవసర మహాసభ నిర్వహించారు. ఈ సభలో కల్వకుర్తి, ఊర్కొండ మండలాల్లో పీఏసీఎస్ సంఘంలో సభ్యత్వం ఉన్న రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు అత్యవసర సమావేశం నిర్వహించామని చైర్మన్ పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా డీపీఓ రఘునాథ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యంలు పాల్గొన్నారు. సమావేశంలో 257 మంది రైతులు పాల్గొని రైతు భరోసాపై తమ తమ అభిప్రాయాలను వ్యక్తప రుస్తూ సాగుచేసే ప్రతి ఒక్కరైతుకు రైతుభరోసా అందించి రైతులను ఆదుకోవాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ షాహేద్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్, డైరెక్టర్లు కృష్ణగౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, వెంకటయ్య, రామునాయక్, ఫరిదాబేగం, సైదమ్మ, సీఈఓ వెంకట్‌రెడ్డి, ఏఓ శ్రీలత, ఎఈఓలు, కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వివాహిత మృతి...

**అచ్చంపేట, జులై 04 ప్రభాతవార్త:** మనస్థాపానికి గురై క్రిమి సంహారక మందు సేవించి వివాహిత మృతి చెందిన సంఘటన చారకొండ మండలం శిర్సనగండ్ల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... శిర్సనగండ్ల గ్రామానికి చెందిన గ్రామీణ డాక్టర్ హరినాథ్ రాజ్ కూతురు రాజశ్రీ (29), కృష్ణాజిల్లా ఖమ్మంపాడుకు చెందిన శేషుకుమార్‌తో 2014లో రాజశ్రీకి వివాహమైంది. పిల్లలు లేని కారణంగా బార్యభర్తల మధ్య తరుచూ గొడవలు జరిగేవని,మూడు నెలల క్రితం పిల్లల విషయంలో భర్తతో గొడవపడి వచ్చి తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది. బుధవారం మండలంలో వ్యక్తిగత పనుల నిమిత్తం తల్లిదండ్రులు చారకొండకు వెళ్లారు, భర్తతో ఫోన్‌లో మాట్లాడుతూ మనస్థాపానికి గురై రాజశ్రీ మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమి సంహారక మందు సేవించింది. గమనించిన స్థానికులు తల్లిదండ్రులకు సమాచారమివ్వడంతో ఆమెను మెరుగైన వైద్యం కోసం నల్గొండ జిల్లాలోని మాల్‌లోని పీపుల్స్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం విషమించి రాత్రి 12 గంటల సమయంలో రాజశ్రీ మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతురాలి తండ్రి హరినాథ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వనపర్తి పట్టణంలో పట్టపగలే దోచేశారు.

**వనపర్తి ప్రతినిధి జులై04 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఐసిఐసిఐ బ్యాంకు దగ్గర ఆగి ఉన్న కారు అద్దాలు పగలగొట్టి సుమారు లక్ష రూపాయల వరకు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. ఎస్సై కథనం మేరకు మూసాపేట్ మండలంలోని మహమ్మద్ హూస్సేన్ పల్లి గ్రామానికి చెందిన మల్లెల వినయ్ కుమార్ రెడ్డి (30) అనే వ్యక్తి గురువారం వనపర్తి జిల్లాలోని తన బంధువులైన వారికి లక్ష 30 వేల రూపాయలు ఇవ్వడం కోసం వనపర్తి జిల్లా కేంద్రానికి రావడం జరిగింది. బాధితుడు లక్ష రూపాయలు నగదు కారులోనే పెట్టి మిగతా 30 వేల రూపాయలను ఐసిఐసిఐ ఏటీఎం దగ్గర విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లిన క్రమంలోనే గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దాలు పగలగొట్టి లక్ష రూపాయలన దొంగలించడం జరిగిందని బాధితుడు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిసి ఫ్రుటేజ్‌ల ఆధారంగా గమనించి దర్యాప్తు చేస్తామని ఎస్సై జయన్న తెలిపారు.

## రక్తహీనత నివారణకు చర్యలు;కర్ని ఏఎన్ఎం

**మక్తల్,జులై04 ప్రభాతవార్త:** పాఠశాల విద్యార్థుల రక్తహీనత నివారణకు చర్యలు తీసుకుం దామని పిహెచ్‌సి ఎఎన్ఎం చంద్రకళ అన్నారు. మక్తల్ మండలంలోని చిట్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం వీక్లీ ఐరన్, ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ (డబ్ల్యుఐఎఫ్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎన్ఎం చంద్రకళ మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ ఆదేశానుసారం ప్రతి గురువారం పాఠశాలలో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తామని,కౌమారదశలో ఉన్న బాలికలు, అబ్బాయిలలో ఉన్న రక్తహీనత సమూలంగా తగ్గించే దిశగా ఈకార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చదువుకుంటున్న 6తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విదుర్‌కుమార్, రవిందర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, వరలక్ష్మి, జ్యోతి. ఆశా వర్కర్ రాధిక, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భాస్కర్**

**మక్తల్,జులై 04 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చిన నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని నిరసిస్తూ గురువారం పిడిఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మూకుమ్మడిగా నిర్వహించిన విద్యా సంస్థల బంద్ మక్తల్‌లో విజయవంతమైంది. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు అప్రోజ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, నాయకులు శేఖర్ అజయ్, రాకేష్, గణేష్, అనూష, అచల, గోవిందమ్మ, సంగీత, స్వాతి, పౌర్ణమి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు హర్షవర్ధన్, సాయికుమార్, నరేష్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

## ర్యాగింగ్ మీనన్స్‌పై అవగాహన సదస్సు

**మాగనూరు, జులై 04 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థినిలకు ర్యాగింగ్ చట్టం గురించి, బాలల హక్కుల గురించి, బాల్య వివాహాల నివారణ గురించి, బాల కార్మిక నిరోధక చట్టం గురించి, షీటీమ్స్, చిల్డ్రన్స్‌పై జరిగే లైంగిక దాడుల నివారణకు ఫోక్సో చట్టాలపై అవగాహన గురించి వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి, డిప్యూటి చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ, సిడబ్ల్యుసి (చైల్డ్ వెల్ఫేర్ కమిటి) మెంబర్స్ పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మాగనూరు కస్తూర్బా కళాశాలలో ర్యాగింగ్ మీనన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డి. దత్తాత్రేయ, డిప్యూటి చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక క్రిమినల్ నేరం ర్యాగింగ్ అంటే ఏమిటి? ఆట పట్టించడం, తప్పుడు సంయమనం, బెదిరింపు, శారీరక లేదా మానసిక హాని కలిగించే కఠినమైన ప్రవర్తన, సాధారణ కోర్సులు ఆమె/ అతను చేయని చర్యను చేయమని విద్యార్థిని కోరడం, ర్యాగింగ్ చేసిన లేదా వారికి సహకరించిన ఇద్దరికి సమానమైన శిక్ష ఉంటుందని, తోటి విద్యార్థులను వేదించడం, హింసించడం బాధపెట్టడం వారిపట్ల కఠినంగా వ్యహరించడం చట్ట పరిధిలోకి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఓఎంఐఎఫ్ కో ఆర్డినేటర్ హాజమ్మ, వాలంటీర్స్ నరసింహ, పద్మ, సావిత్రి, నీలమ్మ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకోవడానికి సమయం ఇవ్వాలి

**మక్తల్ టౌన్,జులై 04 ప్రభాతవార్త :** డీఎస్సీ నోటిఫికేషన్ జారీ తర్వాత నిరుద్యోగులకు చదువు కోవడానికి దాదాపు నాలుగు నెలల సమయం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ వేసిన తర్వాత రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు మొత్తం కూడా చదువుకోవడానికి 4 మాసాలు సమయం ఇవ్వాలని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో రోజు ఎన్నో రకాలుగా నిరుద్యోగులు ఉద్యమాలు చేస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఎందుకు వేయడం లేదని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో నర్సింలు, వెంకటేష్‌లు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధిలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకం

**గద్వాల ప్రతినిధి ,జులై 4 ప్రభాతవార్త :** కెసిఆర్ నాయకత్వంలోని గద్వాల అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు .పదవీకాలం పూర్తి కావడంతో గద్వాల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే ఆత్మీయ సాన్మనం చేశారు . ఎమ్మెల్యే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులైన ఎంపీపీలు ,జడ్పిటిసిలు ఎంపిటిసిలను శాలువా ,మెమెంటోలతో ఘనంగా సత్కరించారు .ఈ ఐదేళ్ల పదవి కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలాల అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారంతో కృషి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వల కన్నా కేసిఆర్ పాలనలోనే గద్వాల నియోజకవర్గం అభివృద్ధి చెందడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే అన్ని విధాలుగా అండగా ఉంటూ భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా గద్వాల నియోజకరవ్గ అభివృద్ధికి మాకు ఎల్లప్పుడూ సభకరించాలని కోరారు. పదవి కాలం పూర్తి అయిన తర్వాత కూడా మేము నిరంతరం ఎమ్మెల్యే వెంటే ఉంటూ ప్రజాక్షేత్రంలోని ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల కోసవ గద్వాల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో పరిపాలించడం జరిగింది. ఎవరి వల్ల సాధ్యం కానీ అభివృద్ధి పదేళ్లలో కేసిఆర్ పాలనలోనే గద్వాల నియోజకరవర్గంలో



స్థానిక ప్రజాప్రతినిధులు సన్మానం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. వ్యవసాయం, విద్యా, వైద్య గ్రామీణ అభివృద్ధి, పల్లె ప్రకృతి వనాలు, ఇలా అనేకమైన కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా అందించి ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలను అందించి అదేవిధంగా ప్రతి గ్రామంలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేసుకుని, ప్రతి గ్రామంలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేసుకుని, ప్రతి గ్రామాలను కూడా అన్ని మౌలిక సదుపాయాలతో గ్రామాలలో మంచి సీసీ రోడ్డులు, డ్రైనేజీ ల నిర్మాణాలు డంపింగ్ యార్డు స్మశాన వాటికలు, రైతు వేదికలు, ఇలా అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను చేసుకొని గ్రాయాలలో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి సాధ్యం కావడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా నన్ను మరొక్కసారి ఆశీర్వదించి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ ఐదేళ్లపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించిన ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిపి కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**పాన్‌గల్ జులై 04 ప్రభాతవార్త :** ఆరు నెలల నుండి పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ వేతనలను వెంటనే చెల్లించాలని శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ , వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో, అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా దిగ్బంధం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము, సిపిఎం, మండల కార్యదర్శి బాల్య నాయక్ లు మాట్లాడుతూ చాలిచాలనీ వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కోవ్వోత్తిలాగా కరిగించుకున్న గ్రామ పంచాయతీ కార్మికుల పై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని వారు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు వారి పిల్లలకు విద్యకు సంబంధించిన వస్తువులు (సమగ్రి) ఇప్పించడం కోసం కూడా వారితో డబ్బులు లేవు, ఈ ప్రభుత్వం వారి పిల్లలను చదువుకు దూరం చేసే విధంగా విధానాలను అవలంబిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని లేని యెడల రానున్న వర్షా కాలం సీజన్ లో గ్రామ పంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టిక తప్పదని హెచ్చరిస్తున్నాము. గ్రామ పంచాయతీ కార్మికులు, అర్హులైన వారికి ఫించన్ సౌకర్యం కల్పించాలని సబ్బులు, నూనెలు, యూనిఫామ్, బూట్లు, గ్లౌజులు ఇవ్వాలని మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలి. గ్రామపంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26000-/ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.జీఓ నెంబర్ 51 సవరించాలని ఎన్నికల సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల కు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం చరవాణి ద్వారా ఎంపీడీఓ , డిపిఓలతో మాట్లాడగా...అందుకు అందుకు అధికారులు స్పందిస్తూ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించుకుంటే చలో కలెక్టర్ కార్యాలయం పాదయాత్ర నిర్వహిస్తామని వారు అన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ సూపరిండెంట్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్, ఎల్లయ్య, రంగస్వామి, సురేష్, బాలస్వామి, మద్దిలేటి , ఆది అర్జునయ్య, ఆది చంద్రశేఖర్, నాగన్న, వెంకటయ్య, నాగేంద్రం, భాగ్యమ్మ, రాములమ్మ, దేవమ్మ, చిట్టెమ్మ ,శాంతమ్మ, కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లోని కార్యాలయాలను పరిశీలించిన కలెక్టర్

**- కలెక్టరేట్‌లోని కార్యాలయాల్లో వసతులపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 04 ప్రభాతవార్త:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మొదటి, 2వ అంతస్తులో గల వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టర్ బదావత్ సంతోష్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కో శాఖ వారీగా అధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. నిర్దేశిత సమయానికి కొంతమంది ఉద్యోగులు మాత్రమే హాజర వ్వడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేసి నేటి నుంచి అందరు ఉద్యోగులు సమయానికి హాజరు కావాలని ఆదేశించారు. లేదంటే అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ సూచించారు. అనధికారికంగా కార్యాలయాలకు సిబ్బంది గైర్హాజరైతే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యాలయాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూసుకోవాలని హితవు పలికారు. అనంతరం కలెక్టరేట్‌లోని అన్ని శాఖలకు సంబంధించిన కార్యాలయాలను అక్కడ ఉన్న సదుపాయాలు, వసతులు, అవసరాల గురించి సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, ఏఏ శాఖలకు అవసరమనే వివరాలను తెలుసుకొని వాటిని సమకూర్చాల్సిందిగా కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు, సిబ్బంది ఇబ్బంది పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా కార్యాలయాలకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందని, వారికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.



అధికారుల హాజరు శాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## ప్రజా సేవకు పదవులతో పనిలేదు; ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి

**తెల్కపల్లి,జులై04 ప్రభాతవార్త:** ప్రజలకు సేవ చేసేందుకు పదవులతో పని లేదని నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడు నాయకుడిగా గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల సమావేశపు హాలులో ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎంపిటిసి, జడ్పీటిసి పదవి విరమణ ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని ఎంపిడిఓ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించడంలో ఎంపిటిసిలు చేసిన సేవ గొప్పదని భవిష్యత్తులో మరిన్ని ప్రజా సంబంధమైన కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని అందుకు పదవులతో పని లేదని నిస్వార్థంగా సేవ చేస్తే పదవులు అవే వస్తాయని అన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న ఎంపిపి కొమ్ముమధు, వైస్ ఎంపిపి విజయనిర్మల, జడ్పీటిసి సుమిత్ర, ఎంపిటిసిలను వారు అధికారులతో కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి కొమ్ము మధు, వైస్ ఎంపిపి విజయనిర్మల, జడ్పీటిసి సుమిత్ర, ఎంపిడిఓ కృష్ణయ్య, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిపి,ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, ఎంపిడిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎంపిపి, ఎంపిటిసిలను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ

## దొడ్డి కొమురయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం:కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 04 ప్రభాతవార్త:** నేటితరం విద్యార్థులు, యువకులు సమాజం కోసం పాటు పడిన మహానీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య తెలంగాణ స్వయం పాలన అకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగాలు చిరస్మరణీయమని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహానీయులు ఎవరు కూడా ఒక జాతికో, కులానికో పరిమితం కాదని, సమాజం కోసం పాటు పడిన ప్రతి మహానీయుడు సమాజానికి చెందిన వారన్నారు. స్వయం పాలన అకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వారి త్యాగాలను నేటి తరం విద్యార్థులు, యువకులు స్మరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల వర్ధంతిలు, జయంతిలను నిర్వహిస్తుందన్నారు. ఆయన అమరత్వం అందించిన చైతన్య స్ఫూర్తితో సబ్బండ వర్గాలు తమ వంతుగా ఉద్యమించాయని, తన అకాంక్షలను చాటడంలో దొడ్డి కొమురయ్య స్పూర్తి ఇమిడి ఉందన్నారు. అమరవీరుల త్యాగాలను నిత్యం స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కంకణబద్దులు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, జిల్లా భూగర్భజల శాఖాధికారి రమాదేవి, జిల్లా మేదర సంఘం అధ్యక్షులు తిరుపతయ్య, బుడగ జంగాల నాయకులు హుస్సేన్, కలెక్టర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల పట్టాలు అందేలా చూస్తాం..

**జర్నలిస్టులకు అండగా ఉంటాం.. టిడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు దండు దత్తేంద్ర**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 04 ప్రభాతవార్త :** జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని టిడబ్ల్యుజె ఐజెయు మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు దండు దత్తేంద్ర అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ పట్టణంలోని టీఎన్‌జీఓ భవనంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు జరిగిన అన్యాయంపై కొందరు జర్నలిస్టులు కోర్టుకు వెళ్లే పరిస్థితి రావడం బాధాకరమన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన పట్టాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేరు తీసి తెలంగాణ రాష్ట్రం పేరిట గత ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిన సందర్భంలో నెలకొన్న గందరగోళానికి జర్నలిస్టులంతా ఇబ్బందులకు గురై ఒకరినొకరు దాడి చేసుకునే పరిస్థితులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు జరిగిన పట్టాల పంపిణీలో జరిగిన అవకతవకలపై కొందరు కోర్టులకు వెళితే మరికొందరు పట్టాల పంపణీలో తమక న్యాయం జరగలేదని ఆవేదనకు గురవుతున్నారు. మరికొంతమంది 25 సంవత్సరాలకు పైబడి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారికి పట్టాల పంపిణీ కూడా జరగలేదని అలాంటి వారికి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. టిడబ్ల్యుజె ఐజెయు తరపున జర్నలిస్టులందరికి న్యాయం జరిగేలా యూనియన్ పోరాటం సాగిస్తుందని భరోసా ఇచ్చారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు పట్టాలు రాని వారిని గుర్తించి ముందుగా ప్రభుత్వం నుంచి వారికి పట్టాల పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. పట్టాలు రాని జర్నలిస్టులు తమ పేర్లను సంఘం నిర్ణయించిన సభ్యుల దగ్గర పేర్లను సంఘం నిర్ణయించిన సభ్యుల దగ్గర పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడబ్ల్యుజె ప్రధాన కార్యదర్శి బిజి రామాంజనేయులు, నాయకులు సాగర్‌రెడ్డి, రవిందర్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, వెంకటేష్, వెంకటయ్య, మణిప్రసాద్, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

గృహజ్యోతిపథకం క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా విద్యుత్ సిబ్బంది విద్యుత్ వినియోగదారుల గృహలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైన ఉందన్నారు. కార్యమ్రకంలో ప్యాక్స్ చైర్మన్ జెల్ల గుర్వయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్‌రాం, చారకొండ మాజీ సర్పంచ్ గుండె విజయేందర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకటయ్య, కాంగ్రెస్ నేతలు కేశమోని శంకర్‌గౌడ్, జేసీబీ వెంకటయ్య, కుకుడాల శ్రీనివాస్, విద్యుత్ అధికారులు డి.ఈ.శ్రీధర్‌శెట్టి, ఏడీ చంద్రశేఖర్, ఏడీ.శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్ రాజు, లైన్‌మెన్ శేఖర్, కట్టర్ శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## నా గెలుపు.. పాలమూరు ప్రజల గెలుపు..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కలిసికట్టుగా పని చేయాలని డీకే అరుణ కోరారు. కేంద్రం సహకారం లేకుండా ఏమీ చేయలేరని, ఇక ఎన్నికలు అయిపోయాయని, ఇకపై కుట్రు మానకొని అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. కాంగ్రెస్ నేతలు గతంలో బీఆర్ఎస్ నాయకుల్లా వ్యవహరిస్తున్నారని, పార్టీ మారాలని వేధిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. జిల్లాలో భూతగాదాలు జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి సచివాలయం ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

**మిడ్జిల్,జులై 04 ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ బల్మూరు వెంకట్ పిలుపు మేరకు మండల ఐఎస్ఐ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో గురువారం అన్ని విద్యా సంస్థలు బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ నేటి పరీక్షల్లో జరిగిన అవకతవకలపై భారతదేశ వామపక్ష విద్యార్థి యువజన సంఘాలతో కలిసి బంద్ నిర్వహించడం జరిగింది. నేటి పరీక్ష రాసిన 24 లక్షల విద్యార్థుల తరపున నిలబడి పోరాటం చేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని విద్యార్థులకు తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత లు తెలిపారు. ఎండి సల్మాన్, నరేష్, ప్రశాంత్, మహేష్, గణేష్, సాయి, మహేష్, మల్లేష్, ప్రశాంత్, రవి, విజయ్ పాల్గొన్నారు.

## పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

**మున్సిపాలిటీలో నివాళులర్పించిన చైర్మన్ ఆనంద్‌గౌడ్, సిబ్బంది**



**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 04 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఏడవ నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ నుండి హైదరా బాద్ సంస్థాన విముక్తికై వీరోచిత పోరాటం చేసిన యోధుడు దొడ్డి కొమురయ్య అని మహ బూబ్‌నగర్ మున్సిపల్ చైర్మ న్ ఆనంద్‌గౌడ్ అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో ఆయన చిత్రప టానికి ఘన నివాళి అర్పించారు. వెట్టిచాకిరి నిర్మూలన, దోపిడి దొంగలకు వ్యతిరేకంగా తన పోరాట పటిమను చాటారని గుర్తు చేశారు. ప్రజలంతా ఏకమై కర్రలు, బడిసెలు, గుణపాలు అందు కుని నిజాం, రజాకార్లను తరిమికొట్టే ఉద్యమించిన దొడ్డి కొమర య్యను స్మరించుకోవడం ఎంతైనా అవసరం ఉందని చెప్పారు. కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో బాలుడు మృతి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 04 ప్రభాతవార్త:** కోడేరు మండల పరిధిలోని రేకులపల్లి గ్రామంలో విద్యుదాఘాతానికి గురై బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం... ఓపీ తాండకు చెంది న శివ (15) బాలుడు గ్రామ పంచాయతీలో విద్యుత్ బల్బుల ను అమరుస్తుండగా పక్కనే ఉన్న లెవన్ కేవీ విద్యుత్ వైర్లకు ప్రమాదవశాత్తు తగలడంతో శివ అక్కడికక్కడే మృతి చెందాడ ని తెలిపారు. బాలుడు మృతదేహన్ని నాగర్‌కర్నూల్ ప్రభుత్వా సుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## యువకుడి అదృశ్యం కేసు నమోదు...

**పాన్‌గల్ జులై 04 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రేమద్దుల గ్రామానికి చెందిన కటిక సాయి కిరణ్ అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కళ్యాణ్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు యువకుడు గత నాలుగైదు రోజుల నుంచి కనిపించడం లేదని తన సోదరుడు కటిక సాయి తేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. యువకుడిని ఎవరైనా గుర్తిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు.

